161) గుండక్రియ

ప॥ నిన్నూ నన్నూ నెంచుకోనినేరమిగాక। పన్నినసూర్యునికాంతి ప్రతిసూర్యుడౌనా॥

చ॥ జలధిలోపలిమీను జలధి దా నౌనా। జలములాధారమైనజంతువుగాక।
నెలవై నీలోనివాడ నీవే నే నౌదునా। పాలసి నీయ్యాధరువుబొమ్మ నింతేకాక॥

****************************************************************************************************



****************************************************************************************************

చ॥ రాజువద్ద నున్న బంటు రాజే తా నౌనా। రాజసపుచనవరిరచనే కాక।
సాజమై నిన్ను గొలిచి సరిగద్దె నుందునా। వోజతో నిన్ను సేవించి వుందు నింతేకాక॥

చ॥ ముత్తెపుజిప్పలనీరు మున్నిటివలె నుండునా। ముత్తెములై బలిసి లో మొనపుగాక।
నిత్తెపుశ్రీవేంకటేశ నీశరణాగతులము। మొత్తపులోకులమా ముక్తులముగాక॥